క్లుప్తంగా

సత్యనారాయణస్వామి కల్యాణోత్సవం



పూజల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నర్సయ్యగౌడ్

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం శ్రీరమా సహిత సత్యనారాయణస్వామి కల్యాణం నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, కామిశెట్టి చంద్రశేఖర్‌శ్రీదేవి, గుండు మల్లయ్య, పోలోజు శ్రీధర్‌బాబు, మంచికంటి భాస్కర్, గోవర్ధన్‌రెడ్డి, మల్లిఖార్జునరావు, సుమన్‌కళ్యాణ్ ఉన్నారు.

ఆలయాలకు విరాళం

మోత్కూరు : మండలంలోని పనకబండ గ్రామంలో ముత్యాలమ్మ, శ్రీసీతారామచంద్ర స్వామి, కంఠమహేశ్వర స్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన, దుర్గామాత పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హాజరై ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాల అభివృద్ధికి రూ.55వేల విరాళం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ బత్తిని తిరుమలేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్ ఉన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలి



రైతులతో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం : ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గంగమూల తండాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. సమస్యలపై తహసీల్దార్ శ్రీనివాస్‌రాజుకు వివరించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, రాసమళ్ల యాదయ్య, బాలకృష్ణ, పాండు, చంద్రారెడ్డి, శంకర్, రాజు ఉన్నారు.

తక్షణమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

చౌటుప్పల్ : రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి తక్షణమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రైతుల పేరుతో రైతు దినోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, జంగయ్య, భిక్షమాచారి, మల్లేషం, మహేందర్‌రెడ్డి, గణేష్, తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



పూజలు నిర్వహిస్తున్న బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్ : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం మండలంలోని చిన్నకందుకూరు మధిర గ్రామమైన బాపనగూడెంలో పెద్దిరాజు పెద్దమ్మ ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు యాదగిరిగౌడ్, రాంచందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పట్టణ అధ్యక్షుడి నియామకం

యాదగిరిగుట్ట : కాంగ్రెస్ పార్టీ పట్టణ సోషల్ మీడియా కన్వీనర్‌గా గుండ్లపల్లి అజయ్‌త్రివేడి గౌడ్‌ను నియమిస్తూ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య శనివారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో యువత క్రియాశీలకంగా పని చేయాలన్నారు. బీఆర్ఎస్, బీజేపీ కుట్రలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా తిప్పికొట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గుడ్ల నరేష్, పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నర్సింహగౌడ్, సీనియర్ నాయకులు గుండ్లపల్లి నర్సింహగౌడ్, కొమ్మగాని రాముగౌడ్, గుండ్లపల్లి రాముగౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉద్యక్షుడు బొజ్జ సాంబేష్, శివకుమార్ తదితరులున్నారు.

క్షయ నివారణపై అవగాహన

భువనగిరిటౌన్ : మండలంలోని ఏజీఐ గ్లాస్ పరిశ్రమలో శనివారం బొల్లెపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి యామిని క్షయ వ్యాధి నివారణపై అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. టీబీ వ్యాధి అనుమానితులందరూ వెంటనే పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ రవీంద్రనాథ్, సూపర్‌వైజర్ దేవి, సురేష్, టీబీ హెల్త్ విజిటర్ గిరిబాబు, రాజు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

● డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి



రాజాపేట : మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



రామన్నపేట : రైతు దినోత్సవంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటఉపేందర్‌రెడ్డి

రాజాపేట : బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసిందని, రైతుల సమక్షేమం కోసం సీఎం కేసీఆర్ నిరంతరం కృషిచేస్తున్నారని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని బొందుగుల, పాముకుంట, రాజాపేట, రఘునాథపురం క్లస్టర్లలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతుల అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతిని రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జైపాల్‌రెడ్డి, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, ఎంపీఓ దినకర్, ఏఓ మాధవి, ఏఈఓలతో పాటు ఎంపీపీ బాలమణి, జెడ్పీటీసీ గోపాల్‌గౌడ్, సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ, పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మదర్‌డెయిరీ డైరెక్టర్ వెంకట్‌రాంరెడ్డి, రైతు సమితి కన్వీనర్ లక్ష్మణ్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

తెలంగాణలోని ప్రతి జిల్లా ఒక కోనసీమ

రామన్నపేట : తెలంగాణ ప్రభుత్వం కృషితోనే సాగునీటి వనరులు పెరిగి ప్రతి జిల్లా ఒక కోనసీమగా మారిందని చౌటుప్పల్ ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వెల్లంకిలో రైతు దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ పథకం ద్వారా భూగర్భజలాలు, సాగునీటి వనరులు పెరగడంతో పంటలు దిగుబడులు ఘననీయంగా పెరిగి మిగులు రాష్ట్రంగా నిలిచిందని తెలిపారు. రామన్నపేట, ఇంద్రపాలనగరం, మునిపంపుల క్లస్టర్‌లలోనూ రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క మాధవరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్, తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వ్యవసాయాధికారి యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్‌నాయక్ అన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని వాసాలమర్రిలో రైతులతో కలిసి అధికారులు, ప్రజాప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, తిర్మాలపూర్ సర్పంచ్ సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి శ్యామ్ సుందర్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నర్సింహులు, ఉపసర్పంచ్ మధు, రైతులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు క్లస్టర్ పరిధిలోని రైతు వేదికల్లో రైతు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్‌గుప్తా, రైతు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, ఎంపీడీఓ బండారు యాదగిరి, తహసీల్దార్ ఎం.జయమ్మ, ఏఓ ఎన్.శిల్ప, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతు సమితి గ్రామ కోఆర్డినేటర్‌లు, రైతులు పాల్గొన్నారు.

కేసీఆర్ కృషితో అన్నపూర్ణగా తెలంగాణ

వలిగొండ : తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ కృషితోనే ఓ అన్నపూర్ణగా అభివృద్ధి చెందిందని వలిగొండ పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 2వరోజు రైతు దినోత్సవంలో భాగంగా శనివారం మండలంలోని రైతు వేదికల్లో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ బోళ్ల లలితా శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని బ్రహ్మణపల్లి, రాయరావుపేట, పడమటిసోమారం, బీబీనగర్ క్లస్టర్ గ్రామాల్లో గల రైతు వేదికల్లో శనివారం రైతు దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా 10ఏళ్ల పాలనలో పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, ప్రత్యేకాధికారి అన్నపూర్ణ, ఏఓ దీప్తి, ఏఈఓ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు దినోత్సవాన్ని ఆయా రైతు వేదికల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. గుజ్జ గ్రామంలో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో గుజ్జ పీఏసీఎస్ చైర్మన్ దోడ యాదిరెడ్డి, ఎంపీపీ గుత్త ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, ఎంపీడీఓ రాములు, ఏఓ ఉమారాణి, ఏఈఓలు, నాయకులు రైతులు పాల్గొన్నారు.

గుండాల : తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎంపీపీ తాండ్ర అమరావతి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన రైతు ఉత్సవాల సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ.ఖలీల్, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, మండల రైతు కోఆర్డినేటర్ గడ్డమీది పాండరి, ప్రజాప్రతినిధులు వరలక్ష్మి, రేఖ, బాలకృష్ణ, సైదులు, సంధ్య, హేమలత, మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ, ఏఓ లావణ్య, ఏఈఓలు క్రాంతి, రాంసింగ్, శ్వేత, ఆకాంక్ష, శ్రీశైలం పాల్గొన్నారు.

అడ్డగూడూరు : రైతాంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ కృషి చేస్తుందని ఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు. శనివారం మండలంలోని మూడు క్లస్టర్లు అడ్డగూడూరు, చౌల్లరామారం, గుట్టుసింగారం గ్రామాలోని రైతు వేదికల్లో రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి, మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణ, సర్పంచ్‌లు బాలెలం త్రివేణి, జోజి, సత్తయ్య, పరమేష్, ఎంపీటీసీ భారతమ్మ, మార్కెట్ మాజీ చైర్మన్ మహేందర్‌నాథ్, ప్రభాకర్‌రెడ్డి, ఏఓ అరుణకుమారి, తహసీల్దార్ ధశరథనాయక్, ఎంపీడీఓ చంద్రమౌళి, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ : రైతులు ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి తెలిపారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల వ్యాప్తంగా రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. చౌటుప్పల్‌లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు ట్రాక్టర్‌పై వేడుకలకు హాజరై ఆకట్టుకున్నారు. పెద్దకొండూర్‌లో ఆదర్శ రైతు వాకిటి రజితారెడ్డిని ఘనంగా సత్కరించారు.



రాజాపేటలో రైతులతో కలసి నాగలి పట్టుకున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి, డీఎల్పీఓ సాధన, మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్‌లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఏఓ నాగరాజు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని అనాజిపురం, దత్తప్పగూడెం, పాటిమట్ల రైతు వేదికల్లో శనివారం రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మోత్కూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పన, జెడ్పీటీసీ గోరుపల్లి శారద హాజరై ఆయా క్లస్టర్లలో మాట్లాడారు. అనంతరం రైతులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ సోంమల్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల ప్రత్యేక అధికారి యాదయ్య, ఏఓ స్వప్న, ఎంపీడీఓ పి.మనోహర్‌రెడ్డి, తహసీల్దార్ షేక్ అహ్మద్, ఏఎంసీ కార్యదర్శి ఎ.వెంకటేశ్వరరెడ్డి, ఏపీఓ కరుణాకర్, ఏపీఎం, తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని వంగపల్లి, సైదాపురం క్లస్టర్లలో శనివారం రైతు దినోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, ఏఓ రాజేష్‌కుమార్, ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి, శ్రీ లొగిల్లు చైర్మన్ సురేష్‌రెడ్డి, సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని ఆయా క్లస్టర్ల రైతు వేదికల్లో శనివారం రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ పద్మజ, ఎంఆర్ఓ రామకృష్ణ, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, ఎంపీ సలీం, సర్పంచ్‌లు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, రాంప్రసాద్, పాండరీ పాల్గొన్నారు.

రైతులు లేని రైతు వేదికలు..

రైతు దినోత్సవ వేడుకలకు గ్రామాల్లోని రైతులకు ఆహ్వానమే అందలేదని పలువురు రైతులు ఆరోపించారు. గుండ్లగూడెం, శారాజీపేట, పటేల్‌గూడెం రైతు వేదికల్లో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి.



చౌటుప్పల్ : మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి



బీబీనగర్ : ట్రాక్టర్‌లో రైతు వేదిక వద్దకు వస్తున్న ఎంపీపీ, అధికారులు



తుర్కపల్లి : వాసాలమర్రిలో ర్యాలీగా వస్తున్న ప్రజాప్రతినిధులు, రైతులు, అధికారులు



మోత్కూరు : పాటిమట్లలో ఎడ్ల బండ్లతో ప్రదర్శనగా వస్తున్న ఎంపీపీ కల్పన, అధికారులు



సంస్థాన్ నారాయణపురంలో మాట్లాడుతున్న ఎంపీపీ గుత్త ఉమాదేవి



గుండాల : రైతు వేదికలో మాట్లాడుతున్న ఎంపీపీ అమరావతి



ఆత్మకూరు(ఎం) : కూరెళ్లలో మాట్లాడుతున్న సర్పంచ్ ఉప్పలయ్య

కనుల పండువగా బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు


రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో శనివారం బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు గ్రామస్తులు కనులపండువగా నిర్వహించారు. ప్రతిష్ఠాచార్యులు బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణశాస్త్రి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం యంత్ర స్థాపన చేసి బొడ్రాయిని ప్రతిష్టించారు. ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ నాయకులు వేదాసు శ్రీధర్ వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీ, సర్పంచ్‌లు ఉప్పు ప్రకాష్, గుత్తా నర్సింహారెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, మాజీసర్పంచ్‌లు బత్తుల శంకరయ్య, కృష్ణగౌడ్, పృథ్వీరాజ్, ఐలయ్య, మాధవరెడ్డి ఉన్నారు.



రామన్నపేట : లక్ష్మాపురంలో బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

బొమ్మలరామారం : మండలంలోని హాజీపూర్ గ్రామంలో శనివారం జరిగిన బొడ్రాయి వేడుకల్లో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత పాల్గొని పూజలు నిర్వహించారు. ఆమె వెంట సర్పంచ్ కవితా వెంకటేష్‌గౌడ్, ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, రాంరెడ్డి ఉన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని కోటమర్తిలో బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు, బోనాలు వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతీ అయోధ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు, విష్ణు పాల్గొన్నారు.



అడ్డగూడూరు : కోటమర్తిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్


భక్తిశ్రద్ధలతో దుర్గామాతకు బోనాలు

మోటకొండూర్ : మండల కేంద్రంలో దుర్గమ్మ బోనాల వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు, పుస్తెమట్టెలు, తలంబ్రాలు సమర్పించారు. రాత్రి గ్రామస్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుగ్గ భాగ్యలక్ష్మీభాస్కర్, జహంగీర్, మల్లేష్, స్వరూప, నాగరాజు తదితరులు ఉన్నారు.

దుర్గాదేవికి ప్రభుత్వ విప్ పూజలు

దుర్గమ్మ పండుగకు ప్రభుత్వ విప్ శనివారం రాత్రి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట గ్రామసర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, పల్లా వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య, కృష్ణ, నవీన్‌రెడ్డి, సుదీర్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

రాజాపేట : మండలంలోని రఘునాథపురంలో దుర్గామాత ఉత్సవాల్లో శనివారం బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంర్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్య గౌడ్, నాయకులు కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, గుజ్జ రామచంద్రం, కటుకం నాగేష్, బూరెల శ్రీనివాస్, పాండు, రమేష్, శ్రీను, సాగర్, ధనుంజయ, గణేష్, తదితరులు ఉన్నారు.



మోటకొండూర్ : పూజలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత తదితరులు

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో దుర్గామాతకు శనివారం భక్తులు ఘనంగా బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ నాయకులు హరిశంకర్‌గౌడ్, పడాల శ్రీనివాస్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మామిడాల నర్సింహులు, లక్ష్మి, సతీష్, కిషోర్, నరేందర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

యాదగిరిగుట్ట : ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమైన విద్య అందుతుందని పట్టణంలోని జెడ్పీ పాఠశాల (బాయ్స్) హెచ్ఎం ప్రభావతి అన్నారు. శనివారం పట్టణంలోని కొత్త గుండ్లపల్లిలో బడిబాట కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈనెల 9వ తేదీ వరకు బడిబాట కార్యక్రమం కొనసాగుతుందన్నారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అలీ షరీఫ్, విజయరాణి, ఫిభా, బేబిరాణి, ఎస్ఎంసీ వైస్‌చైర్మన్ చంద్రకళ ఉన్నారు.

రాజాపేట : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సర్పంచ్ మాడోతు లక్ష్మీ రాములునాయక్, హెచ్ఎం మల్లెమాల అన్నారు. శనివారం మండలంలోని పుట్టగూడెం, కొండ్రెడ్డిచెర్వు గ్రామాల్లో రాజాపేట బాలికల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దేవుల నాయక్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శ్రీధర్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

వలిగొండ : బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని మండల విద్యాధికారి శ్రీధర్ అన్నారు. శనివారం మండలంలోని నాగారం ప్రాథమికోన్నత పాఠశాల పరిధిలో ఉపాధ్యాయులతో కలిసి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 17వతేదీ వరకు మండల వ్యాప్తంగా బడిబాట కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : తంగడపల్లిలో విద్యార్థులకు అడ్మిషన్‌లు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు

విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు

చౌటుప్పల్ : విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లిలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట కరపత్రాలను ఆవిష్కరించి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పదోతరగతి ఫలితాల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆలె నాగరాజు, ఎస్ఎంసీ చైర్మన్ బొడ్డు ముత్యం, మోటె సత్తయ్య, వెంకటయ్య, రాజేంద్రప్రసాద్, రమాదేవి, మంగమ్మ, భాగ్యమ్మ, తదితరులు ఉన్నారు.




రామన్నపేట : బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి శ్రీధర్

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని గుజ్జ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు శనివారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చొల్లేటి శ్రావణ్‌కుమార్, సర్పంచ్ యాదవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ యాదిరెడ్డి, ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేట : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాధికారి శ్రీధర్ తెలిపారు. శనివారం మండల వ్యాప్తంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఎస్ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

సీఎస్‌కు వినతులు అందజేత

భూదాన్‌పోచంపల్లి : ప్రథమ భూదాత వెదిరె రామచంద్రారెడ్డి విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని, పోచంపల్లిలో వెదిరె స్మారక భవనం, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం భూదాన్‌రామచంద్రారెడ్డి సేవాసమితి అధ్యక్షుడు పోతగల్ల దానయ్య, గౌరవ సలహాదారు కొట్టం కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఎ.శాంతికుమారికి వినతిపత్రాన్ని అందజేశారు. దోతిగూడెం పరిధిలో గల రసాయన కంపెనీలు విడుదల చేసే వాసనతో తీవ్ర అనారోగ్యం పాలవుతున్నామని కంపెనీలను మూసివేయాలని సర్పంచ్ పగిళ్ల స్వప్నరాంరెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం అందజేస్తున్న రూ.లక్ష సాయాన్ని చేనేత కార్మికులకు కూడా వర్తింపజేయాలని కోరుతూ చేనేత సెల్ నియోజకవర్గ కన్వీనర్ పాండు వినతిపత్రం అందజేశారు.



సీఎస్‌కు వినతిపత్రం అందజేస్తున్న భూదాన్ రామచంద్రారెడ్డి సేవా సమితి నాయకులు

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్, విడుదల..

అన్యాక్రాంతమైన మున్సిపల్ ప్రభుత్వ భూములపై విచారణ చేపట్టాలని కోరుతూ సీఎస్‌కు వినతిపత్రం ఇవ్వడానికి వస్తున్న కాంగ్రెస్ నాయకులను పోలీసులు అడ్డగించి వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వదిలిపెట్టారు. కార్యక్రమంలో పాండు, వెంకటేష్, సుధీర్, చందు, శ్రీనివాస్ ఉన్నారు.

తాగునీటి క్యాన్ల పంపిణీ

తుర్కపల్లి : మండల కేంద్రంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మహిళలకు తాగునీటి క్యాన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాజుల్‌గౌడ్, నరేందర్, బాలరాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

చౌటుప్పల్ : వలిగొండలో ఈనెల 11న జరిగే ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బోయ లింగస్వామి తెలిపారు. పట్టణ కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో శ్రావణ్‌కుమార్, లింగస్వామి, మధు, గణేష్, సాయికుమార్ ఉన్నారు.

5న విద్యుత్ విజయోత్సవ సభ

చౌటుప్పల్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 5న విద్యుత్ విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు ట్రాన్స్‌కో డీఈ విజయ్‌భాస్కర్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో ఎస్ఎంరెడ్డి ఫంక్షన్‌లో 5న ఉదయం 10గంటలకు విజయోత్సవ సభ ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట ఏడీ శ్యామ్‌కుమార్, ఏఈ సతీష్ ఉన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం

గుండాల : రైల్వే శాఖ నిర్లక్ష్యం, ప్రభుత్వ విధానాలతోనే రైలు ప్రమాదం సంభవించిందని సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. ఒరిస్సా రాష్ట్రం బహనాగా రైల్వే స్టేషన్ పరిధిలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో 300 మంది మృతి చెందారని, 1000మందికి పైగా గాయాలు కావడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.

మున్సిపల్ చైర్మన్‌కు వినతి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని శ్రీఇంద్రపాల ముత్యాలమ్మ దేవాలయం వద్ద ఉన్న బ్రిడ్జి కింద నిలుస్తున్న మురుగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ శనివారం కౌన్సిలర్ ఆలె నాగరాజు ఆధ్వర్యంలో కాలనీవాసులు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుకు వినతిపత్రం అందజేశారు.

రాఘవకు డీసీపీ అభినందన

భువనగిరిటౌన్ : కుంగ్ ఫూ మార్షల్ ఆర్ట్స్‌లో బ్లాక్ బెల్ట్ సాధించిన కల్లూరి రాఘవ చైతన్యను డీసీపీ ఎం.రాజేష్‌చంద్రా అభినందించారు. రాఘవ శనివారం పట్టణంలోని డీసీపీ క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిశారు. కార్యక్రమంలో ఏసీపీ మొగలయ్య, కుంగ్ ఫూ మాస్టర్ జటంగి సందీప్, రాఘవ తండ్రి మల్లేశం తదితరులు ఉన్నారు.

రోడ్డు విస్తరణకు సర్వే ప్రారంభం

వలిగొండ : మండల కేంద్రంలో పెరిగిన రద్దీకి అనుగుణంగా ప్రభుత్వం రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా రూ.12.5కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పనులను హైదరాబాద్‌లోని కేఎస్సార్ ఇన్‌ఫ్రా కంపెనీ టెండర్ దక్కించుకోవడంతో సిబ్బంది శనివారం ఆర్అండ్‌బీ అధికారులతో కలిసి రోడ్డు సర్వే పనులు చేపట్టారు.

కరపత్రాలు విడుదల

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడిలో గల శ్రీ తిరుమలనాథ స్వామి పునః ప్రతిష్ఠకు సంబంధించిన కరపత్రాలను శనివారం ఆలయ కమిటీ సభ్యులు విడుదల చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకురాలు మచ్చ శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, మచ్చ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ వసంతా శ్రీనివాస్‌గౌడ్, ఆలయ చైర్మన్ బల్‌రాం, ఈఓ నరేందర్, సభ్యులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌కు సన్మానం

భూదాన్‌పోచంపల్లి : హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్‌ను శనివారం జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి కలిసి శాలువాతో సన్మానించారు. ఇటీవల అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకొని వచ్చిన సందర్భంగా ఆయనను కలిసినట్లు వారు తెలిపారు.

వైభవంగా శ్రీరాములోరి కల్యాణం

వలిగొండ : మండలంలోని చిత్తాపురంలో గల శ్రీసీతారామచంద్రస్వామి వారి 15వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా వేద పండితులు నిర్వహించారు. కార్యక్రమంలో కందాటి సోమిరెడ్డి, ఏనుగు అంజిరెడ్డి, పీసరి వెంకటరెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.